యువత ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

విజేత జట్టుకు కప్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 12: యువత ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఎస్ఆర్‌జే జట్టు విన్నర్‌గా, రాహుల్ స్ట్రైకర్స్ జట్టు రన్నరప్‌గా నిలువగా, ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం సాధన చేయాలని సూచించారు. క్రీడలు మానసికోల్లాసం, శరీర ధృడత్వంతో పాటు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. యువత వ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంగడి పురుషోత్తం, ఆకుల ప్రవీణ్, మెడిచెల్మెల నాని, సాగర్, వెంకటేశ్, విశ్రాంత పీడీ ఆల్‌రౌండర్ గంగాధర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

- రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాలలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల(మల్యాల), ఫిబ్రవరి 12: రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మల్యాల మండలం కొండగట్టులో బుధవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే గుర్తింపు ఉంటుందన్నారు. 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి, బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులంతా ఐక్యంగా ఉండి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు సాగర్‌రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, రవి వర్మ, నాయకులు మల్లారెడ్డి, నాగేశ్, శ్రీనాథ్, అజార్, దశరథం, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోంచి ఆభరణాలు లాక్కెళ్లిన మహిళలు

కథలాపూర్, ఫిబ్రవరి 12: కథలాపూర్ మండలం ఊట్‌పల్లి గ్రామానికి చెందిన గజెల్లి లక్ష్మి అనే వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని మహిళలు బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. గ్రామస్తులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గజెల్లి లక్ష్మి ఇంట్లో ఒంటరిగా ఉండగా, బుధవారం మధ్యాహ్నం ఇద్దరు మహిళలు వచ్చి మాటల్లోకి దింపి ఆధార్‌కార్డు పరిశీలిస్తామని చెప్పారు. కొద్దిసేపటికే లక్ష్మి మెడలో నుంచి బంగారు చైన్, చెవులకు ఉన్న కమ్మలు, బిరిడీలు సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు లాక్కెళ్లి పరారయ్యారు. లక్ష్మి లబోదిబోమంటూ మొత్తుకోగా, సమీపంలోని ఇండ్లల్లో ఉన్న వారు వచ్చే సరికి అప్పటికే ఇద్దరు మహిళలు పరారయ్యారు. కాగా, ఘటనా స్థలాన్ని ఎస్ఐ నవీన్‌కుమార్ పరిశీలించి బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలించి, దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
VEHICLE FOR SALE
★Maruthi Swift VXI BSVI-2023, Model: Veh No: TS23 G1114, Contact: INDUSIND Bank. Cell: 99593 45748. NTK-0000
CHANGE OF NAME
★Aeguri Bhagya Laxmi, W/o. Ramesh, D/o. Yellaiah (Old Name) H.No. 8-2-25, Bhavaninagar, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist. have my Name was changed to ANUGULA LAHARI W/o. RAMESH (New Name) NTK-00000
GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్. NT-337308
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మాట్లాడుతున్న డీఆర్డీవో రఘువరన్

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

జగిత్యాల, ఫిబ్రవరి 12: పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల స్వశక్తి సంఘాల సభ్యులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ సెర్ప్ సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పౌష్టికాహారంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు మల్లేశం, మానిక్ రెడ్డి, విజయభారతి, వనజ, వెంకటేశ్, ఏపీఎంలు శంకర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కోరుట్ల: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోరుట్ల, ఫిబ్రవరి 12: మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కౌన్సిలర్ గౌతమి, సైకాలజిస్ట్ గౌతమ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు 'మానసిక ఆరోగ్యం, ప్రేరణ' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో పట్టు సాధించి భారత దేశ ప్రగతి రథచక్రాలుగా నిలువాలన్నారు. మొబైల్ ఫోన్స్, డ్రగ్స్, ప్రేమ వంటి అంశాలకు ఆకర్షితులు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, శమీన్ సుల్తానా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, ఫిబ్రవరి 12: చెందోలి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మానసిక ఆరోగ్యం, ప్రేరణ' అంశంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ మల్యాల సీడీపీవో వీరలక్ష్మి మాట్లాడుతూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కో-ఆర్డినేటర్ శ్రావణ్, సఖీ కేంద్రం సిబ్బంది భాగ్యలక్ష్మి, ఐడీసీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో పీఎంఎస్‌హెచ్ఆర్ఐ నిధుల వినియోగంపై 20 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఎస్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024-25 సంవత్సరానికి గానూ పీఎంఎస్‌హెచ్ఆర్ఐ కింద విడుదలైన నిధులను ఎలా ఖర్చు చేయాలి అనే విషయంపై సమీక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్ఏవో రమేశ్‌కుమార్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, సిస్టమ్ అనలిస్టు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

పసుపు క్వింటాల్ @ రూ.11,111

మెట్‌పల్లి, ఫిబ్రవరి 12: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.11,111, కనిష్ఠ ధర రూ.5,151, పసుపు గోళ (మండ)కు గరిష్ఠ ధర రూ.9,551, కనిష్ఠ ధర రూ.6,226, పసుపు చూరకు గరిష్ఠ ధర రూ.9,511, కనిష్ఠ ధర రూ.6,112 పలికినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 2760 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

తల్లిదండ్రులపై కొడుకు హత్యాయత్నం

మెట్‌పల్లి/మారుతీనగర్, ఫిబ్రవరి 12: పట్టణంలోని బోయవాడకు చెందిన ఎల్ల అన్వేష్ అనే యువకుడు వయో వృద్ధులైన తన తల్లిదండ్రులపై హత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... అన్వేష్ తన తల్లిదండ్రులు ఎల్ల రమాదేవి-గంగనర్సయ్యపై బుధవారం తెల్లవారు జామున కత్తి, కొడవలితో విచక్షణరహితంగా దాడి చేశాడు. స్థానికులు అప్రమత్తమై తీవ్రంగా గాయపడిన వారిని దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా, అన్వేష్‌కు కొంత కాలంగా మతిస్థిమితం సరిగ్గా ఉండడం లేదని, ఈ క్రమంలోనే దాడి చేసినట్లుగా అనుమానిస్తున్నారు. గంగనర్సయ్య ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జిల్లా వాసులకు డాక్టరేట్

జగిత్యాల: మంజులకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్

జగిత్యాల, ఫిబ్రవరి 12: మండలంలోని మానాలకు చెందిన మ్యాక మంజుల ఉస్మానియా యూనివర్సిటీలో వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ రజినీ పర్యవేక్షణలో అప్లికేషన్ ఆఫ్ అనాక్సిజెనిక్ ఫొటోట్రాఫిక్ బ్యాక్టీరియా యాస్ బయోఫర్టిలైజర్ ఆన్ కాప్సికం యాన్యుమ్‌పై పరిశోధన చేసినందుకు గానూ డాక్టరేట్ ప్రదానం చేశారు.

మెట్‌పల్లి రూరల్/కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12 : కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్‌గా పనిచేస్తున్న మెట్‌పల్లి మండలం విట్టంపేట గ్రామానికి చెందిన మునుగూరి పురుషోత్తంకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పురుషోత్తం కరీంనగర్‌కు చెందిన ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కవిత్వంపై 'అన్నవరం దేవేందర్ కవిత్వం సమగ్ర అధ్యయనం' అంశంపై ఆచార్య గోన నాయక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి

సారంగాపూర్, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి అధ్యాపకులు విరామ సమయాల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో అర్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలన్నారు. కళాశాలలో కోర్సులు, వసతుల గురించి వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, మెరుగైన విద్యాబోధన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, రాజు, వెంకటేశ్వర్లు, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12: హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల మంజూరు, పెండింగ్ డీఏలు, నూతన పీఆర్సీ మంజూరు, జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు వివరించి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల తనిఖీ

పీహెచ్‌సీలో సిబ్బందిని వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి ప్రమోద్

కథలాపూర్, ఫిబ్రవరి 12: మండల కేంద్రంతో పాటు అంబారిపేట గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి ప్రమోద్ బుధవారం తనిఖీ చేశారు. పీహెచ్‌సీల్లోని ల్యాబ్‌లు, ఫార్మసీ విభాగాలు, రికార్డులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రామ్ మేనేజర్ రవీందర్, వైద్యాధికారులు సింధూజ, అర్చన, సూపర్‌వైజర్ శ్రీధర్ ఉన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

కథలాపూర్, ఫిబ్రవరి 12: చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆర్‌బీఎస్‌కే కోరుట్ల క్లస్టర్ వైద్యాధికారి సురేంద్ర పేర్కొన్నారు. కథలాపూర్ మండలం చింతకుంట, రాజారాం తండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఆయన చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. చిన్నారులు ఎత్తుకు తగ్గట్టుగా బరువు ఉండాలని, తేడా ఉంటే వారికి అదనంగా పౌష్టికాహారం అందించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఎండీ కుదిషియా, వైద్యసిబ్బంది సుభాష్, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు అమృత, స్వరూప, సంధ్య పాల్గొన్నారు.

మూడో రోజూ నిలిచిన పత్తి కొనుగోళ్లు

వెల్గటూర్, ఫిబ్రవరి 12: ఎండపల్లి మండలం కొత్తపేటలోని శాతవాహన జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేస్తుండగా మూడు రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమ, మంగళవారం పత్తి కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాష్ట్ర రహదారిపై ధర్నా చేసిన విషయం తెలిసిందే. కాగా, బుధవారం కూడా రైతులు తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేయలేదు. దీంతో మూడు రోజుల క్రితం వచ్చిన రైతులు వాహనాల కిరాయి ఎక్కువ పడుతుందనే భయంతో తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులకు పత్తి విక్రయించారు. ఈ విషయమై అధికారులను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా ఎవరూ అందుబాటులోకి రాలేదు.

కొత్తపేట జిన్నింగ్ మిల్లులో నిలిచిన పత్తి వాహనాలు

మల్లాపూర్: వెంకట్రావుపేటలో లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణానికి హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

కొడిమ్యాల: నల్లగొండలో లక్ష్మీనర్సింహ స్వామి రథోత్సవానికి హాజరైన భక్తులు

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి జాతర

మల్లాపూర్, ఫిబ్రవరి 12: మండలంలోని వెంకట్రావుపేట, పాతదాంరాజ్‌పల్లి గ్రామాల్లో బుధవారం లక్ష్మీనరసింహస్వామి జాతర వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

కొడిమ్యాల, ఫిబ్రవరి 12: మండలంలోని నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఉదయం నుంచే గుట్టపైన స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

సారంగాపూర్, ఫిబ్రవరి 12: బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం చందనోత్సవం నిర్వహించారు. రాత్రి కోనేరులో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, డోలోత్సవం, తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. పూజల్లో మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంతు రవిదాస్ జయంతి

సంతు రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మోచీ సంఘం సభ్యులు

మారుతీనగర్, ఫిబ్రవరి 12 : మెట్‌పల్లి పట్టణంలో మోచీ సంఘం ఆధ్వర్యంలో మాఘపౌర్ణమి సందర్భంగా సంతు రవిదాస్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంతు రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొండ్లెపు సాయిలు, బైరి రాములు, కావల్ల పెంటయ్య, మధు, గంగాధర్, శ్రీనివాస్, సాగర్, మణి, రాజు, గోపీ, రవీందర్, మల్లేశం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

పెగడపల్లి, ఫిబ్రవరి 12: పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన దాసరి రాధవ్వ (85) బుధవారం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాధవ్వ అనారోగ్యంతో బాధపడుతుండగా, గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొడుకు రాయమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవీందర్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

వెల్గటూర్, ఫిబ్రవరి 12: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కో-ఆర్డినేటర్ శ్రావణ్ సూచించారు. ఎండపెల్లి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు 'మానసిక ఆరోగ్యం, ప్రేరణ' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి, సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చైల్డ్‌హెల్ప్‌లైన్1098 బృందం సభ్యులు

మోడల్ స్కూల్‌లో చేరండి

కథలాపూర్, ఫిబ్రవరి 12: కథలాపూర్ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ఆసక్తి గల విద్యార్థులు చేరాలని ప్రిన్సిపాల్ అనిత కోరారు. కథలాపూర్ మండలం చింతకుంట, దుంపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం ఆమె మోడల్ స్కూల్‌లో సదుపాయాలు, విద్యా బోధన తీరు గురించి వివరించారు. ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష రాసేందుకు ఐదో తరగతి విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు రవీందర్, సుధాకర్, సతీశ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం సందర్శన

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

కొడిమ్యాల, ఫిబ్రవరి 12: మండలంలోని నల్లగొండ లక్ష్మీనర్సింహ స్వామి జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అలాగే, తిప్పాయిపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని సూచించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, మందులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, ఏఎన్ఎం లత, ఆశ కార్యకర్తలు జ్యోష్న, విమల తదితరులు పాల్గొన్నారు.

శ్యామల చెరువుకు ఎల్లంపల్లి నీళ్లు

కొడిమ్యాల, ఫిబ్రవరి 12: సూరంపేటలోని శ్యామల చెరువుకు ఎల్లంపల్లి నీళ్లు బుధవారం వచ్చి చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి మండలంలోని కొండాపూర్ మైసమ్మ చెరువుకు పంపుల ద్వారా ఎత్తిపోసి, అక్కడి నుంచి పంపు ద్వారా పోతారం రిజ్వాయర్‌కు, అక్కడి నుంచి పంపు ద్వారా శ్యామల చెరువులోకి ఎల్లంపల్లి నీటిని ఎత్తిపోస్తున్నారు. వరి చేలు ఎండిపోకుండా రెండు నెలల పాటు నిరంతరంగా నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

కరపత్రం ఆవిష్కరణ

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలో బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల హక్కులకు సంబంధించిన కరపత్రాన్ని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు నూతన లేబర్ కార్డులు జారీ చేయడంతో పాటు ఆరోగ్య బీమా, సహజ మరణం పొందితే రూ.5 లక్షల సాయం, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, 55 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అందించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 22న జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సురేశ్, శంకర్, బాబు, ప్రకాశ్, పురుషోత్తం, అంజయ్య, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

రాయికల్, ఫిబ్రవరి 12: 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఇన్‌చార్జి కమిషనర్ వెంకటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇంటిపన్ను, నల్లాల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఎంక్రోచ్‌మెంట్ ఫీజు సకాలంలో చెల్లించాలని కోరారు.

దుకాణాల ఏర్పాటుకు వేలం

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా దుకాణాల ఏర్పాటుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. కొబ్బరి కాయలు, బెల్లం విక్రయానికి గానూ రూ.1,58,116, లడ్డూ, పులిహోర విక్రయానికి గానూ రూ.1,14,116కు రేగుల రాజేశం దక్కించుకున్నారు. కొబ్బరి ముక్కల సేకరణకు గానూ రూ.15,116కు తోడేటి మల్లేశం దక్కించుకున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌యాదవ్, రాంచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు కరుణాకర్‌రావు, వెంకటేశం, శేఖర్, పార్థసారధి, నర్సింహారెడ్డి, గోపీకృష్ణ, కిషన్‌రావు, రాజేశం, వెంకటరమణ, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఆలయ పూజారి శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

నేడు సమన్వయ సమావేశం

ధర్మపురి, ఫిబ్రవరి 12: మార్చి 10 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని పాత టీటీడీ కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.